
https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
05, ఏప్రిల్,2026
సంపుటి : 03
సంచిక : 177
పేజీలు : 8.00
వెల : 5.00

## 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

### అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు



అమరావతి,ఏప్రిల్4తరంగాలు ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొం దించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయిం చకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం

మిగతా 2లో

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే




- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్4(తరంగాలు ప్రతినిధి బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేయ నున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్య యంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## 210 పరుగుల చేసిన రాజస్థాన్

### అర్ధ సెంచరీలు చేసిన జైస్వాల్, జురెల్




న్యూఢిల్లీ,ఏప్రిల్4తరంగాలు ప్రతినిధి: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ తో జరుగుతున్ పోరులో రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 210 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న రాజస్థాన్ కి అద్భుతమైన ఆరంభం లభించింది. ధ్రువ్ జురెల్ అద్భుతమైన అర్ధ శతకంతో చేయగా, ఓపెనర్లు

- మిగతా 2లో పేజిలో

## పాక్‌లో చర్చలకు వెళ్లబోమని మేమెప్పుడూ చెప్పలేదు: ఇరాన్ మంత్రి



మిగతా 2లో

## గడవువ ముగుస్తోంది...


- ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- విధ్వంసానికి 48 గంటల సమయం
- అంతా భగవంతుడి దయ!



2లో

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

- బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్
- అప్రమత్తంగా ఉండాలని సిపి
- సరికొత్త వాట్సాప్ మోసాలకు సీఎఫ్‌ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు
- సజ్జనార్ హెచ్చరిక




2లో



# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

(మొదటి పేజి (తరువాయి)

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు



కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

- బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్
- అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్4 వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# అమిత్ షా పర్యటనలో ఘర్షణ

- సీరియస్‌గా తీసుకున్న ఇసి
- డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్

న్యూఢిల్లీ,ఏప్రిల్4 పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

## గడవువ ముగుస్తోంది...

వాషింగ్టన్,ఏప్రిల్4అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది. తమ గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి

అమరావతి,ఏప్రిల్4 వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేసి తీరుతామని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైసీపీ కుట్రలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ నేతలు ఏం చేసినా సరే ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ మోహన్ రెడ్డి వరకూ మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. నాడు తీరప్రాంత భూములను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాల్పులు జరిపి మరీ బలవంతంగా లాక్కుంటే.. జీవో 217తో జగన్ మత్స్యకారుల పొట్టకొట్టాడని మంత్రి కొల్లు ఆరోపించారు. తాజాగా పెట్టుబడుల్ని అడ్డుకుంటూ మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు. పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం చూడలేమన్నట్లు ఆ పార్టీ నేతల తీరు ఉందని మంత్రి ఆగ్రహించారు.

## హింసను ప్రోత్సహిస్తే సహించేది లేదు

**బాల్క సుమన్‌కు మంత్రి వివేక్ హెచ్చరిక**

మంచిర్యాల,ఏప్రిల్4: ఖబడ్దార్ బాల్క సుమన్.. చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. హింసను ప్రోత్సాహించే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం (ఏప్రిల్ 4) జరిగిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై మంత్రి వివేక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గంలో ఈ సారి ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికే అందుకు నిదర్శమని పేర్కొన్నారు. మొదటి నుంచి ఎన్నికలు సజావుగా సాగేందుకు మేం సహకరించామని.. కానీ బాల్క సుమన్, బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే బాల్క సుమన్, బీఆర్ఎస్ శ్రేణులు మా కాన్వాయ్?పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న చరిత్ర బాల్క సుమన్‌దని విమర్శించారు. బాల్క సుమన్ మాదిరిగా బెదిరింపు, రౌడీ రాజకీయాలు మేం ఎప్పుడు చేయలేదు.. భవిష్యత్‌లో కూడా చేయబోమని పేర్కొన్నారు. అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదన్నారు. గత ఎన్నికల్లో సుమన్ తమను బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని.. మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఈసారి కూడా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని.. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్?గా ఎన్నికైన వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

# 28 జిల్లాలతో కొత్తగా ఏపి మ్యాప్ విడుదల

గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

## పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

హైదరాబాద్,ఏప్రిల్4 ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని అన్నారు.

## 210 పరుగుల చేసిన రాజస్థాన్



యశస్వీ జైస్వాల్ (55) హాఫ్ సెంచరీతో చెలరేగగా, వైభవ్ సూర్యవంశీ మెరుపు బ్యాటింగ్ తో గుజరాత్ బౌలర్లకు ముచ్చెమటలు పట్టించారు. అనంతరం జైస్వాల్ సూర్యవంశీ మధ్య నెలకొన్న 70 పరుగుల భాగస్వామ్యాన్ని గుజరాత్ కెప్టెన్ రషీద్ ఖాన్ బ్రేక్ చేశాడు. రషీద్ బౌలింగ్(6.2)లో ÷-లగెన్ ఫిలిప్స్ కి క్యాచ్ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ (18 బంతుల్లో 5 ఫోర్లు ఒక సిక్సుతో 31 పరుగులు) పెవిలియన్ కి వెళ్లిపోయాడు. అనంతరం జురెల్ తో కలిసి ఇన్సింగ్స్ ముందుకు నడిపిస్తున్న క్రమంలో జైస్వాల్ (36 బంతుల్లో 6 ఫోర్లు 3 సిక్సులతో 55 పరుగులు) తన అర్ధ శతకం పూర్తి చేసుకున్న తర్వాత కగిసో రబాడా బౌలింగ్ లో క్లిన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఆర్ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ (8), షిమ్రాన్ హెట్‌మయర్ (18) పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. ఒకవైపు జురెల్ (42 బంతుల్లో 5 ఫోర్లు 5 సిక్సులతో 75 పరుగులు) మాత్రం దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ, తన హాఫ్ సెంచరీని కంప్లీట్ చేసుకున్నాడ

## పాక్‌లో చర్చలకు వెళ్లబోమని మేమెప్పుడూ చెప్పలేదు: ఇరాన్ మంత్రి

న్యూఢిల్లీ,ఏప్రిల్4 యుద్ధం ముగింపు దిశగా ఇస్లామాబాద్‌లో జరుగుతున్న చర్చలను తాము ఎప్పుడూ వ్యతిరేకించలేదని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్జీ తాజాగా అన్నారు. పాక్ నేతృత్వంలో చర్చలకు ఆటంకాలు ఎదురవుతున్నాయన్న మీడియా వార్తల నేపథ్యంలో ఇరాన్ మంత్రి ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్ అభిప్రాయంపై అమెరికా మీడియాలో తప్పుడు కథనాలు వచ్చాయని చెప్పారు. పాక్ తీసుకుంటున్న చర్యలకు తాము కృతజ్ఞతతో ఉన్నామని చెప్పారు. ఇస్లామాబాద్‌లో చర్చలకు హాజరు కాబోమని తాము ఎప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. యుద్ధం ముగింపు కోసం యూఎస్ తమపై బలవంతంగా రుద్దుతున్న షరతులపైనే తాము స్పందిస్తున్నామని చెప్పారు.గల్ఫ్‌లో యుద్ధం ముగింపు కోసం పాక్ చొరవతో సాగుతున్న చర్చలు నెమ్మదించాయంటూ ఇటీవల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ చర్చల్లో ఇరాన్ పాలుపంచుకోకపోవడంతో పురోగతి కొరవడిందని అమెరికన్, పాక్ మీడియాల్లో కథనాలు వచ్చాయి. అయితే, ఈ వార్తలను పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి తోసిపుచ్చారు. అవన్నీ కల్పిత కథనాలేనని స్పష్టం చేశారు. ఇక శుక్రవారం పాక్ విదేశాంగ శాఖ ఇషాక్ దార్ మంత్రి సౌదీ విదేశాంగ శాఖ మంత్రి ప్రిన్స్ ఫైజల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్‌తో మాట్లాడారు. యుద్ధం ముగింపు కోసం పాక్, చైనా ప్రతిపాదించిన ఐదు పాయింట్ల ప్రణాళికపై చర్చించారు. ఆరు వారాల నుంచి సాగుతున్న యుద్ధం కారణంగా గల్ఫ్‌లో చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలు తప్పవన్న భయాందోళనలు నెలకొన్నాయి.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

హైదరాబాద్,ఏప్రిల్4 ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 05 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్న అధిక ధరలు

- ధరలు నియంత్రించడంలో పాలకులు వైఫల్యం




**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 4,( తరంగాలు):** సామ్రాజ్యవాద దేశం అమెరికా యుద్ధ దాహం కారణంగా, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పెరిగిపోయి అశాంతి,అభద్రతా భావం పెరగడం తో పాటు, యుద్ధం కారణంగా 30,40 శాతం ధరలు పెరిగిపోయి పేద బడుగు బలహీన, మధ్య తరగతి వర్గాల ప్రజలు కొనుగోలు శక్తి నీ కోల్పోయారని సిపిఎం పార్టీ జిల్లా నేత అబ్దుల్ నబి, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు అన్నారు. సుల్తాన అధ్యక్షతన జరిగిన పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలు నియంత్రించడం లో విఫలం చెందుతున్నాయని అన్నారు. వ్యాపార గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని హోటల్ లు,హాస్టళ్లు మూత పడుతున్నాయిటిఫిన్ రేట్లు పెరగటం వల్ల శ్రామిక వర్గాలు అర్థఆకలితో విధులు నిర్వహించే పరిస్థితులు నెలకొంటున్నాయని వాపోయారు. మరో వైపు మీసేవ చార్జీలు రెట్టింపు చేయడం వల్ల మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా ఉన్నదని వారు తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని అధిక ధరలు నియంత్రించడం పై శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మన్యం మోహన్ రావు, మునిగంటి లక్ష్మి, సంధ్య,మరియా, ఈసం వెంకటమ్మ, అబ్బాస్ కొమరం ముత్యాలు,సరోజ,నాగరాజు, సత్యనారాయణ కోరి, కడారి వెంకటమ్మ పాల్గొన్నారు.

## సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్నిఉపయోగించుకోండి కల్వకుర్తి డి.ఎస్.పి. వెంకట్ రెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 4 తరంగాలు ప్రతినిధి.

కల్వకుర్తి నియోజకవర్గ అన్ని మండలాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్ లో ప్రవేశపెట్టిన అటువంటి సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని అందరూ వినియోగించు కోవాలని తెలియజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా కల్వకుర్తి డి.ఎస్.పి. ఎస్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందని ఎవరైనాబాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ కు రాకుండా వాళ్లకు నచ్చిన ప్రదేశంలో లేదా వారి యొక్క ఇంటి వద్ద ఫిర్యాదు ఇవ్వడానికి పోలీసు వారిని కోరినచో పోలీసు అధికారులు బాధితుల వద్దకు వెళ్లి ఆ ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి ఫిర్యాదు దారులకు ఉచితంగా ఎఫ్.ఐ.ఆర్. కాపీను ఇవ్వడం జరుగుతుంది. బాధితులపై లైంగిక దాడులు కానీ, హత్యలు, దాడి చేయడం, చిన్న పిల్లలపై మహిళలపై జరిగే నేరాలు, అట్రాసిటీ కేసులు గురించి, వికలాంగులు, మహిళలు, చిన్నపిల్లలు ఎవరైనా నేరం గురించి పోలీస్ స్టేషన్ కి రాలేని వారు 100కు డయల్ చేసినచో పోలీసు అధికారులు మీయొక్క ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. జనవరి నెల నుంచి ఇప్పటి వరకు కల్వకుర్తి డివిజన్ పరిధిలో 5 కేసులు బాధితుల ఇంటికి వెళ్లి పిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయడం జరిగింది కాబట్టి ఈ కొత్త విధానాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని వార్త పత్రికల ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

## మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే - పెద్ది. సుదర్శన్ రెడ్డి




**తరంగాలు, ఏప్రిల్ :04,నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి**

గజ్వేల్ లో మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వ ఆస్తి. అలాంటి కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులనే ధ్వంసం చేసినట్లేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం మరియు ఖండనీయమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుండి మళ్లించేందుకు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడి క్యాంపు కార్యాలయంపైనే ఇలాంటి దాడులు జరుగుతున్న పరిస్థితుల్లో సాధారణ ప్రజలకు భద్రత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం ప్రదర్శించడం అత్యంత గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే - పెద్ది స్వప్న- సుదర్శన్ రెడ్డి దంపతులు



**తరంగాలు, ఏప్రిల్ :04, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు విచ్చేసి నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేడిపల్లి సుమతి- ఐలయ్య కుమారుడు బి.ఆర్.ఎస్ యూత్ నాయకుడు మేడిపల్లి లక్ష్మణ్ -బేబీ వివాహం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరుగగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నర్సంపేట రూరల్ మండలం ముత్తోజిపేట గ్రామానికి చెందిన మెరుగు నర్సిరెడ్డి -సౌందర్య ల కుమార్తె మన్విత రెడ్డి - మనోహర్ రెడ్డి ఇలా వివాహం హనుమకొండ పట్టణంలోని శుభమ్ కళ్యాణ వేదికలో ఘనంగా జరగగా వివాహ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన బోశెట్టి అరుణ - సుధాకర్ ల కుమారుడు రాజేష్- అంకిత ల వివాహ మహోత్సవం జరుగగా నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, యూత్ ఎన్నారై విభాగం నియోజకవర్గ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు, నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఫాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ బాధ్యులు, వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల నిధుల కేటాయింపులో వివక్ష చూపడం అనైతిక చర్య..

- ఈజీఎస్ నిధుల వివక్షత పై ఎమ్మెల్యే, కలెక్టర్ సమాధానం చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**తరంగాలు, ఏప్రిల్ :04, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**



నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచులు గెలిచిన గ్రామాలకు ఈజీఎస్ నిధులను నిలిపివేయడాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా అన్ని గ్రామాలలో సర్పంచ్ లు, ప్రజలు కష్టపడి ఉపాధి హామీ పనులు చేస్తున్నారని ఉపాధి హామీ పథకంలోని లేబర్ కాంపోనెంట్ ద్వారా గ్రామాల అభివృద్ధి కోసం మెటీరియల్ కాంపోనెంట్ పైన వచ్చే అభివృద్ధి నిధులను కేవలం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిచిన గ్రామాలకు కేటాయించడాన్ని వివక్షతగా భావిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం పనులలో గ్రామ సర్పంచులు ప్రజలతో మమేకమవుతూ గ్రామ ప్రజలతో కలిసి పని చేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ సర్పంచులు గెలిచిన చోట వచ్చిన నిధులను పక్క గ్రామాలకు మళ్లించడం ఎంతవరకు న్యాయమో చెప్పాలన్నారు.

గ్రామాల వారీగా గ్రామస్తులు పడిన కష్టాన్ని స్థానిక ఎమ్మెల్యే డివిజన్ యూనిట్ గా మార్చి గ్రామాల అభివృద్ధికి గండి కొడుతూ అధికార పార్టీ కాంగ్రెస్ సర్పంచులు గెలిచిన వారికే కేటాయించడం ద్వారా ఎమ్మెల్యే చూపుతున్న వివక్షత స్పష్టంగా కనబడుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నదని, గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి తీసుకుంటే అధికారులు వంత పాడటం సిగ్గుచేటు అని అన్నారు. అధికారులు ఈ వివక్షతకు బాధ్యత వహించాల్సి ఉంటుంది అన్నారు. జిల్లా కలెక్టర్, ఈజీఎస్ అధికారులు వెంటనే స్పందించి అన్ని గ్రామాలకు సమ న్యాయంగా నిధులు కేటాయించి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల అభివృద్ధికి దోహదపడాలన్నారు.

# లైన్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయం లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య




**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 4,(తరంగాలు):** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ లైన్స్ క్లబ్ క్లబ్బుకు డిస్టిక్ గవర్నర్ ,డిస్టిక్ లైన్స్ క్లబ్ ఆఫ్ సర్వీస్ ఆక్టివిటీలో భాగంగా పర్మినెంట్ ప్రాజెక్టు కింద బాడీ ఫ్రీజర్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు లయన్స్ ప్రతినిధుల సహాయంతో తీసుకు రావడం జరిగింది. ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండవ సర్వీస్ ఆక్టివిటీ లో భాగంగా జఫర్గడ్ ముఖ్య కూడలిలో డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ చే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా వారు విచ్చేసి మండల కేంద్రంలోని సర్పంచ్ కుల్ల మోహన్ రావు, ఉప సర్పంచ్ కోత్వాల్ కుమార్ సమక్షంలో జఫర్గడ్ మేజర్ గ్రామపంచాయతీకి అప్పగించడం జరిగింది. ఆ తర్వాత జఫర్గడ్ కూడలిలో చలివేంద్రము దీనికి సహకరించిన దాత లయన్ మెరుగు రాజు సహాయంతో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా గవర్నర్ చేతుల మీదుగా కరక నరసింహారెడ్డి సహాయంతో జఫర్గడ్ అమాలీలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఆ తర్వాత జఫర్గడ్ లోని వైశ్య భవనంలో డిస్టిక్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య చే జఫర్గడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ వారి అధ్యక్షతన జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. లైన్స్ క్లబ్ లో కొత్త సభ్యునిగా మొక్కల భాస్కర్ రెడ్డి సభ్యులుగా జయం కావడం వారికి గవర్నర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.అట్టి కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, ఫస్ట్ వైస్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి సెకండ్ వైస్ గవర్నర్ హరి కిషన్ రెడ్డి , రీజియన్ చైర్ పర్సన్ పొన్నాల సంయుక్త రీజియన్ చైర్ పర్సన్ దుస్స శివశంకర్ , రీజియన్ చైర్ పర్సన్ ప్రమోద్ జోన్ చైర్ పర్సన్ కరుణాకర్ రెడ్డి జఫర్గడ్ గ్రామపంచాయతీల సర్పంచ్లను గవర్నర్ చేతుల మీదుగా వారికి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా వాసవి క్లబ్ వనిత క్లబ్ పిఎస్టి లను వారిచే సన్మానం చేయడం జరిగింది జఫర్గడ్ క్లబ్ ప్రతినిధులను వారిచే ఘనంగాసన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సెక్రెటరీ యుగంధర్ ట్రెజరర్ మెరుగు బాలరాజు లయన్స్ ప్రతినిధులు సర్పంచులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## బాడీ ఫ్రీజర్ వితరణ



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 4,(తరంగాలు):** జఫర్గడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్ఘడ్ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ నీ గ్రామపంచాయతీకి బహుకరించడం జరిగినది.అనంతరం చలివేంద్రం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్నటువంటి హమాలీలకు దుప్పట్లు పంచే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల్ల మోహన్ రావు సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి జనన మరణాలు సహజం మరణించిన తర్వాత బంధుమిత్రుల సందర్శనార్థకం పరిశుభ్రత వాతావరణంలో అంతక్రియలు జరగడానికి లైన్స్ క్లబ్ వారు బాడి ఫిజర్ జాఫర్ ఘడ్ గ్రామపంచాయతీకి డొనేట్ చేయడం చాలా అభినందనీయం వారికి మా గ్రామ పంచాయతీ తరపున, మా మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం. కావున మండల ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొత్వాల కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి కనకం విజయకుమార్, మరియు లయన్ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్, కోశాధికారి మెరుగు బాలరాజు, కార్యవర్గ సభ్యులు శ్రవణ్ కుమార్, రొడ్డ రాజు, కందగట్ల శివకుమార్, మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 4,తరంగాలు :** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. పబ్లిక్ గార్డెన్ నుండి ఐడిఓసి వరకు "ఈట్ రైట్ వాక్ " నిర్వహించాలన్నారు.

రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పనిచేసే ఫుడ్ హాండ్లర్స్ కుక్స్ కి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్ కి గుర్తింపు పత్రం, శిక్షణ ఇవ్వాలన్నారు. 7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 8వ తేదీ న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీల చెకప్, సి సెక్షన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, లింగ నిర్ధారణ చట్టం గురించి వివిధ భాగస్వాముల తో ఐ డి ఓ సి లో వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ టీబీ / హెచ్ఐవి హై రిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్, హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రాల్లో యోగా డిమానిస్ట్రేషన్ ,హోమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను డిఎంహెచ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఏసిపి నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్, డాక్టర్ మధుకర్ యాదవ్, డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ యాదవ్,, డెమో వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఆయుష్ డిపిఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే





- **దొంతి మాధవరెడ్డి**

తరంగాలు, ఏప్రిల్ :04, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి

నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ మంచినీటి సమస్య, సరఫరా పై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, అధికారులతో ఉమ్మడిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో అంతరాయం కలగకుండా చర్యలు, ఏదైనా సమస్య ఏర్పడితే అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమన్వయంతో సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులతో విడివిడిగా చర్చించి సుదీర్ఘ సమావేశం నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, పబ్లిక్ హెల్త్ ఈ ఈ సుచరన్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డిఓ ఉమారాణి, మిషన్ భగీరథ ఈ ఈ సురేందర్, మున్సిపల్ కమిషనర్ కాటన్ భాస్కర్, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సింగపురం ఇమ్మానియేల్ రాజ్ జన్మదిన వేడుకలు





**స్టేషన్ ఘన్పూర్ ఏప్రిల్ 4,(తరంగాలు):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ జన్మదిన వేడుకలు శనివారం స్టేషన్ ఘన్పూర్ లోని వారి కార్యాలయంలో శనివారం అట్టహాసంగా జరిగాయి. నియోజకవర్గ అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరుకొని వారికి క్యాంప్ కార్యాలయంలో బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల, గ్రామాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ అండగా ఉండి బలోపేతం కోసం కృషి చేస్తా జాతీయ అధ్యక్షుడు ఫారుక్...




**కల్వకుర్తి. ఏప్రిల్ 4 తరంగాలు ప్రతినిధి** హైదరాబాద్ లోని సురవరం ప్రతాప్ రెడ్డితెలుగుయూనివర్సిటీ లో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ స్టేట్ జనరల్ బాడీ మీటింగ్ ఎంతో ఘనంగా జరిగింది. ఈమీటింగ్ లో జాతీయ జనరల్ సెక్రటరీ తౌఫిక్ రెహమాన్. రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్. అధ్యక్షాన జరిగిన ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు మరియు అన్ని జిల్లాల టీ.ఎస్.ఎం.ఈ.ఎస్.ఏ. అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు ప్రధాన కార్యదర్శిలు అలాగే తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సయ్యద్ ఖాదర్. అనిరీలేబుల్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం వైస్ ప్రెసిడెంట్ ఎండి ఫిరోజ్ నాగర్ కర్నూల్ కల్వకుర్తి సంఘం నాయకులు ఈ సమావేశంలోపాల్గొన్నారు. జాతీయ అధ్యక్షుడు ఎంఏ ఫారుక్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రలలో కూడామైనారిటీ ఎంప్లాయిస్ కొరకు నిరంతరం నీతి నిజాయితీగా పనిచేస్తూ ఏదైనా సమస్య ఉంటే వాళ్ల సమస్యలు తీర్చడానికి ఐక్యం చేయడానికి. ఎల్లప్పుడు కృషి చేస్తాననిచెప్పడంజరిగింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం 33 జిల్లాల్లో నుండి వచ్చిన సంఘం నాయకులకు హృదయపూర్వకంగా. అభినందనలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ టీ.ఎస్.ఎం.ఈ.ఎస్.ఏ. సంఘానికి బలోపేతం చేయడానికి. కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర అన్ని ఉద్యోగులకు పెన్షన్ వాళ్లకు కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యను తీర్చడానికి కృషి చేస్తానని మీ సహాయ సహకారం కూడా కావాలని కోరడం జరిగింది. ఈ మీటింగ్ యొక్క ముఖ్యమైన డిమాండ్లు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు పి.ఆర్.సి. ఇవ్వాలని పెండింగ్ లోఉన్నడి. ఎ. లను తొందర ఇవ్వాలని రిటర్మెంట్ అయిన వారికి ఉద్యోగులకు వచ్చే బెనిఫిట్స్. వెంటనే ఇవ్వాలని. ప్రభుత్వ ఉద్యోగులు.పెండింగ్లో ఉన్న బిల్స్ వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.సి.పి.ఎస్. ని రద్దు చేసిపాత పెన్షన్ అమలు చేయాలని. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో టీ.ఎస్. ఎం.ఈ. ఎస్. ఏ. రాష్ట్ర సంఘం సభ్యులు. నాయకులకు. జాతీయ అధ్యక్షులు. ఎం.ఏ.ఫారుక్. ఘనంగా సన్మానించి అవార్డు ఇవ్వడం జరిగింది.




## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ఎంపీ లక్ష్మణ్‌ను కలిసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ



**హైదరాబాద్, ఏప్రిల్ 4,తరంగాలు :** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ఎంపీ లక్ష్మణ్ ను డాక్టర్ వన్నాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి సిద్ధాంతాలకు, మోడీ ఆశయాలకు కుట్టుబడి ఉంటూ, కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటూ, వాక్ ఫౌండేషన్ ద్వారా అనేక సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, అనేక పేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తూ ప్రజల మన్ననలను పొందిన డా. వన్నాల వెంకటరమణ ను పార్టీ అధిష్టానం ఇటీవల బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధిగా నియమించారు. అధికారప్రతినిధిగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు రాజ్యసభ సభ్యులు కోవా లక్ష్మణ్ ను వారి స్వగృహానికి వెళ్లి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి వారికి ధన్యవాదములు తెలిపి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వారు డాక్టర్ వన్నాల వెంకటరమణను జనసంఘ్ పార్టీ భావజలం నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన వారు అని అభినందిస్తూ, పార్టీ అభివృద్ధి కొరకు కృషి చెయ్యాలని, పార్టీలో చురుకైన పాత్ర పోషించి మరియు అభివృద్ధి చెందాలని వారు ఆశీర్వదించారు. డాక్టర్ వన్నాల వెంకటరమణ పార్టీ కోసం నిరంతరం కృషి చేసి పార్టీని మరింత పటిష్టం చేసే విధంగా కృషి చేస్తానని మాట ఇచ్చారు.



THARANGALU DAILY NEWS
ఆదివారం, 05 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ ఏప్రిల్ 4**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ క్షేత్రాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి" అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం ప్రతి అధికారి బాధ్యత అని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, వాటిపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మొదటగా అనంతోగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, మంజూరైన 19 ఇళ్లలో 3 ఇళ్లు మాత్రమే రూఫ్ స్థాయికి చేరుకున్నాయని తెలుసుకుని మిగిలిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారు గలిగ నాగలక్ష్మి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఆళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు. బయాలజీ వంటి విషయాల్లో దయాగ్రామ్స్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి ఇన్వర్టర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లపల్లి గ్రామంలో రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించి, ఆధునిక సాగు పద్ధతులు అవలంబించాలని సూచించారు. మండలంలో లక్ష్యంగా పెట్టుకున్న 400 ఎకరాల్లో 290 ఎకరాల్లో సాగు పూర్తయిందని అధికారులు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. 108 అంబులెన్స్ సేవలను కూడా పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో, కార్యాలయ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మళ్లీ స్పష్టం చేశారు. మండలంలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, డెంగ్యూ--మలేరియా నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహణ, వాటర్ ట్యాంకుల పరిశుభ్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, బోర్ల వినియోగంపై సమీక్షించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

విద్యాశాఖపై సమీక్షలో భాగంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపాలు ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని పాఠశాలల్లో మెనూ పాటించకపోవడంపై ఎంఈఓ శాంతారావును హెచ్చరించి, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్, ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎస్సై అండ్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు

- గ్రామీణ నిరుద్యోగ యువతకు అండగా టాస్క్ సి. ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి.ఏప్రిల్ 04. తరంగాలు ప్రతినిధి**



కడ్తల్ మండలంకర్కల్ పహాడ్ గ్రామంలోఏర్పాటు చేయనున్న ఎస్సై అండ్ కానిస్టేబుల్ శిక్షణ తరగతుల (మొదటి) కేంద్రాన్ని పరిశీలించారు. చుట్టూ పరిసర ప్రాంతాల యువతకు అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూగ్రామాల వారీగా ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ, ఆర్థికంగా వెనుకబడిన యువతకు తోడ్పాటును అందించేందుకై ప్రయత్నిస్తున్నామని, ప్రస్తుతం పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అవసరం, కానీ గ్రామీణ ప్రాంతాల్లోని చాలామంది యువతకు ఈ అవకాశాలు అందుబాటులో ఉండవు,ఈ లోటును దృష్టిలో పెట్టుకుని ఈ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాము అని, ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రామాణిక పాఠ్యాంశాలతో పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ అందిస్తామని, అంతేకాకుండా, విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక పరీక్షలు, మాక్ టెస్టులు నిర్వహిస్తూ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తామని పేర్కొంటూ గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ ఉండి, వారికి సరైన శిక్షణ ప్రమాణాలు లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఈ కోచింగ్ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత కలలను నిజం చేసే దిశగా మా చిన్న ప్రయత్నం అని తెలిపుతూ, ప్రతి మండలంలో కొన్ని గ్రామాలకు కలిపి ఒక శిక్షణ కేంద్రం ఉండేలా ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామీణ యువతలో మంచి స్పందన వ్యక్తమవుతోంది, ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడం వల్ల తమ లక్ష్యాలను సాధించడానికి ఇది గొప్ప వేదికగా మారిందని యువత హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసిస్తూ యువత భవిష్యత్తుకు గురించి ఆలోచిసూ గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్కల్ పహాడ్ సర్పంచ్ బనావత్ తేజీరాం, గోవింద పల్లి తండా సర్పంచ్ జాను రమేష్, స్థానిక నాయకులు అయోధ్య, జలీల్, రమేష్, రాజ్ కుమార్, కృష్ణ, మధు, సంతోష్, మల్లేష్, లచ్చినారి, గోవిందాయ పల్లి తండా వార్డు సభ్యులు భాస్కర్, బుజ్జి హనుమ, సికిందర్, జ్యోతి సంతోష్, మరియు స్థానికులు శంకర్, దశరథ్, సురేందర్, మల్లెష్, కృష్ణ, జైపాల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణపై కఠిన చర్యలు తీసుకుంటాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరిక
- అల్ట్రాసౌండ్ కేంద్రాలకు కఠిన నిబంధనలు
- లింగ సమానత్వం కాపాడాలని పిలుపు

**వరంగల్, ఏప్రిల్ 4 ,తరంగాలు :**



గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి ఇవి ప్రధాన కారణమవుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని ఆదేశించారు. సంబంధిత నిబంధనలు పూర్తిగా పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, ఎస్‌బి కంట్రోల్ రూమ్ నంబర్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారం లేకుండా ఈ అక్రమాలను అరికట్టడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కమిషనర్ స్పష్టం చేశారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలన కొనసాగిస్తోంది

- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 4,తరంగాలు :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలన కొనసాగిస్తోందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తీవ్రంగా విమర్శించారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓసిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన "ఆరు గ్యారెంటీలు" అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలను మోసం చేస్తూ కేవలం మాటలకే పరిమితమైన ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అవినీతి పెరిగి, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తన స్వప్రయోజనాల కోసం పనిచేస్తోందని, వచ్చే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో విస్తృతంగా అవినీతి జరుగుతోందని అన్నారు. అభివృద్ధి పనుల పేరుతో నిధుల దుర్వినియోగం జరుగుతుందని, స్థానిక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం, అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు తక్కెలపల్లి రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు,బొడిగె శోభ , మరియు సీనియర్ నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, డాక్టర్ ఖాళి ప్రసాద్, రత్నం సతీష్ షా, జలగం రంజిత్, మల్లాడి తిరుపతిరెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల జారీ తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష



**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 4,తరంగాలు :**

జిల్లాకు సంబంధించిన వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల జారీ, తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గౌరవెల్లి, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, సాదా బైనామా, పెండింగ్ లో ఉన్న మీసేవ సర్టిఫికెట్లు పరిష్కారానికి తీసుకోవాల్సిన సత్వర చర్యలపై కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి ఆర్డీవోలు, జాతీయ రహదారుల శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో పాటు తహసీల్దారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో భూ సేకరణ ప్రక్రియలో భాగంగా పెగ్ మార్కింగ్ వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కూడా మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన వివిధ సర్టిఫికెట్ల జారీ లో పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. అదేవిధంగా జన గణనకు సంబంధించి హౌస్ లిస్టింగ్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడంలో సహాయ సహకారాలను అందించాలని తహసీల్దారులకు సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులు ,సిబ్బంది సమయపాలన పాటించాలి
- ఎలాంటి నిర్లక్ష్యం చేసిన ఉపేక్షించేది లేదు
- రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 4,తరంగాలు :**
ఆసుపత్రికి వస్తున్న రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం ఎంజీఎం ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు.ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించేందుకు వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని పలు వార్డులు, అత్యవసర విభాగం, ఔట్‌పేషంట్ విభాగం తదితరాలను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు.అనంతరం ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్శనలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిబిసిడిఓ పుష్పలత ఆర్డీఓ సుమా, ఎంజీఎం, కేఎంసి సుపరింటెండెంట్స్ హరీష్ చంద్ర రెడ్డి, సంధ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ ఐన్స్పెక్టర్, ఆర్ ఎం ఓ లు, అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కళ్ళు ఉండి కూడా చూడలేని కబోది కిషన్ రెడ్డి

- ఆరు గ్యారంటీల అమలు పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 04,తరంగాలు :**
ఆరు గ్యారంటీల అమలు పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటిగా అమలు చేస్తూ పరిపాలనలో దూసుకుపోతుంటే ప్రజల్లో సీఎం రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కిషన్ రెడ్డి అసత్యాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కళ్ళు ఉండి కూడా చూడలేని కబోదిగా కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమల్లో భాగంగా విడుతలవారీగా రైతు రుణమాఫీ యాభై లక్షల గృహాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళ సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, దాదాపు అరవై వేల ఉద్యోగ కల్పన ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేసినవి




కావా? అని కిషన్ రెడ్డి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం కాబట్టే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే సీఎం రేవంత్ పనితనానికి నిదర్శనం అని గుర్తుంచుకోవాలన్నారు. గత పదకొండు సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఏపాటిగా అమలు చేశారొ చెప్పాలన్నారు . జన్ దన్ ఖాతాల్లో పదిహేను లక్షల రూపాయలు వేస్తామని చెప్పి ఎందుకు వేయలేదో కిషన్ రెడ్డి జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ఇస్తామన్న కోటి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదో నిరుద్యోగులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. జిఎస్టి పేరుతో పేద ప్రజల రక్తం పిలుస్తూ అనేకసార్లు మార్పులు చేర్పులు చేసింది మీ ప్రభుత్వం కాదా అని అన్నారు . ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం అయ్యారు కాబట్టే మీరు ప్రాతినిత్యం వహిస్తున్న పార్లమెంట్ పరిధిలో జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మీ పార్టీకి డిపాజిట్ కూడా రాలేని విషయాన్ని మీరు మర్చిపోయారా కిషన్ రెడ్డి అని గుర్తు చేశారు.కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నాడు అని పేర్కొన్నారు . సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కేరళలో మీరెన్ని సర్కస్ ఫీట్లు చేసిన బిజెపికి డిపాజిట్లు కూడా రావని బండి సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు.

### 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరించిన


## నిమ్మాని శేఖర్ రావు, అబ్బిడి రాజీరెడ్డి






**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 4,తరంగాలు :**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆయూబ్ ఆధ్వర్యంలో 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నిక కోసం ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 3, 14, 43 డివిజన్ల ఇంచార్జ్‌లు నిమ్మాని శేఖర్ రావు,అబ్బిడి రాజిరెడ్డి ఆశావాహుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పలువురు డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఇంచార్జ్‌లను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ బలోపేతం లక్ష్యంగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో డివిజన్ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను చేపట్టిందన్నారు. పార్టీ కష్టకాలంలో నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన నాయకులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో డివిజన్ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమని, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తగిన గౌరవం, అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య దంపతులు...



**హైదరాబాద్.ఏప్రిల్ 04, తరంగాలు :**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్ ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు ఎలీషా వెంకటయ్య దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్ లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య దంపతులుమర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు మెంబర్స్

**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 4, (తరంగాలు):**
ఇల్లందు మండలం లోని బాలాజీ నగర్ పంచాయతీ నాలుగో వార్డ్ మెంబర్ వేముల వెంకట్, ఐదో వార్డ్ మెంబర్ తాటి శైలజ, 11వ వార్డు మెంబర్ కవిత సర్పంచ్ పాయం స్వాతి సమక్షంలో. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాల పట్ల ఆకర్షితులై, పంచాయతీలో అభివృద్ధి జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే



సాధ్యమవుతుందన్న విషయాన్ని తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, ఉప సర్పంచ్ ఎల్.ఈశ్వరమ్మ, పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేటెంట్ ఔషధాలపై ట్రంప్ పిడుగు

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ సుంకాల యుద్ధానికి తెరతీశారు. ఈసారి ఆయన పేటెంట్ ఔషధాలు, వాటి తయారీకి ఉపయోగించే కీలక ముడి పదార్థాల దిగుమలపై 100 శాతం సుంకాలు విధించారు. దీనికి సంబంధించి ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ప్రతీకార సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేయడంతో 1962 నాటికి దేశ జాతీయ భద్రతా చట్టంలోని సెక్షన్ 232, 1974 నాటికి వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద ఈ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అయితే ఈ సుంకాల ప్రభావం భారత ఔషధ ఎగుమతులపై పెద్దగా ఉండదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. మన దేశం నుంచి అమెరికాకు జరిగే ఔషధ ఎగుమతుల్లో 90 శాతం పేటెంట్ గడువు ముగిసిన జెనరిక్ ఔషధాలే ఎక్కువగా ఉండడం ఇందుకు కారణమని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ డైరెక్టర్ అజయ్ శ్రీవాస్తవ్ చెప్పారు. అయితే ట్రంప్ తాజా సుంకాల ప్రభావం అమెరికాకు పేటెంట్ ఔషధాలు ఎక్కువగా ఎగుమతి చేసే ఐర్లాండ్, జర్మనీ, జపాన్, యూకే, స్విట్జర్లాండ్, బెల్జియం, డెన్మార్క్, జపాన్ దేశాల ఫార్మా కంపెనీలు ఎక్కువగా ఉంటుందన్నారు.

**అయినా అనిశ్చితే?**

ప్రస్తుతం ఈ సుంకాల పోటు పేటెంట్ ఔషధాలకు మాత్రమే పరిమితం. అయితే ఏడాది తర్వాత జెనరిక్ ఔషధాలకు ఉన్న మినహాయింపును సమీక్షిస్తానని ట్రంప్ ప్రకటించారు. వ్యూహాత్మకంగానే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు భావిస్తున్నారు. ఇప్పటికిప్పుడు జెనరిక్ ఔషధాలపై సుంకాలు విధిస్తే అమెరికాలో ఔషధ ధరలు చుక్కలంటి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే ప్రమాదం ఉందనే భయంతోనే ట్రంప్ సర్కార్ ప్రస్తుతానికి ఈ విషయం పక్కన పెట్టిందని భావిస్తున్నారు. పెట్టి జెనరిక్స్‌పైనా సుంకాల భారం మోపితే భారత ఫార్మా కంపెనీలకూ తిప్పలు తప్పవని భావిస్తున్నారు.

# వంటింటిపైనా యుద్ధ ప్రభావం



న్యూఢిల్లీ: గల్ఫ్ యుద్ధం వంటింటి బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది. దిగుమతయ్యే సన్ ఫ్లవర్, సోయా నూనెల ధరలు ఈ యుద్ధంతో మరింతగా పెరిగాయి. ఈ ఏడాది జనవరిలో రిటైల్ మార్కెట్లో రూ.150 పలికిన లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్.. ప్రస్తుతం కంపెనీని బట్టి రూ.190 నుంచి రూ.202 వరకు పలుకుతోంది. లీటరు విజయ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర సైతం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాల్లో రూ.202కు చేరింది. ఇక కోల్డ్ ప్రెస్డ్ సన్ ఫ్లవర్ అయిల్ ధరైతే కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాల్లో లీటరు రూ.280 నుంచి రూ.350 మధ్య పలుకుతోంది. డాలర్‌తో రూపాయి మారకం రేటు పతనం వంట నూనెల ధరలకు మరింత సెగ పెడుతోంది.

**ఇతర వంట నూనెలదీ అదే పరిస్థితి**

ఇతర వంట నూనెలదీ ఇదే పరిస్థితి. వేరుశనగ దిగుబడులు తగ్గడంతో పల్లీ నూనె ధరా దూసుకుపోయింది. గత ఏడాది డిసెంబరులో రూ.175-180 మధ్య పలికిన కిలో వేరుశనగ నూనె ప్రస్తుతం రూ.200 నుంచి రూ.220 మధ్య పలుకుతోంది. ఆవనూనెదీ ఇదే పరిస్థితి. గత ఏడాది ఏప్రిల్‌లో కిలో రూ.170 పలికిన కిలో ఆవ నూనె ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో రూ.188-190 మధ్య ఉంది. గత నెల 2న కిలో రూ.136 పలికిన పామాయిల్ ధర ప్రస్తుతం బ్రాండ్‌ను బట్టి కిలో రూ.141 నుంచి రూ.150 మధ్య పలుకుతోంది.

**పెరిగిన నౌకా రవాణా చార్జీలు**

మన దేశంలో ఎక్కువగా వినియోగించే సన్ ఫ్లవర్‌లో ఎక్కువ భాగం రష్యా, ఉక్రెయిన్ దేశాల నుంచే రావాలి. గల్ఫ్ యుద్ధంతో ఈ దేశాల నుంచి వంట నూనెలతో వచ్చే నౌకల ప్రయాణాలకు ఆటంకం ఏర్పడింది. దీంతో నౌకా కంపెనీలు రవాణా చార్జీలు పెంచేశాయి. సరఫరా అడ్డంకులతో పాటు రవాణా చార్జీల భారం తోడవడంతో దిగుమతిదారులు ధరలు పెంచేశారు. ఆ ప్రభావం రిటైల్ మార్కెట్‌పైనా కనిపిస్తోంది. ఈ యుద్ధం మరింత కాలం కొనసాగితే వంటింటి బడ్జెట్ పెద్ద గుదిబండగా మారుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# శరీరంలో శక్తి స్థాయిలను పెంచే యోగాసనాలు ఇవి..

నేటి వేగవంతమైన జీవనశైలిలో శక్తి స్థాయిలు (ఎనర్జీ), స్థైర్యం (స్టామినా) నిలుపుకోవడం ఎంతో అవసరం. ఇందుకోసం పలు రకాల ఆహారాలు, శారీరక కార్యకలాపాలు ఉపయోగపడతాయని తెలిసిందే. అయితే ఇవి మాత్రమే కాకుండా యోగా ఆసనాలను క్రమం తప్పకుండా అభ్యసించడం ద్వారా కూడా శక్తి, స్థైర్యాన్ని పెంచుకోవచ్చు. యోగా శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచి, కండరాలకు ఆక్సిజన్ సరఫరాను పెంచి, నాడీ వ్యవస్థను సమతుల్యం చేస్తుంది. దీంతో అలసటను మూలంగా తగ్గించడంలో సహాయపడుతుంది. తక్షణ ఫలితాలకంటే యోగా ఆసనాలు శరీరానికి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. ఇవి శక్తి, సహనాన్ని పెంచడమే కాకుండా మానసిక కేంద్రీకరణను మెరుగుపరచి, ఒత్తిడిని తగ్గిస్తాయి. కనుక శక్తి, స్థైర్యాన్ని పెంచేందుకు ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన యోగా ఆసనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

తాడాసనం..మౌంటెన్ పోజ్ (తాడాసనం) శక్తిని పెంచే ప్రాథమిక ఆసనం. కాళ్లు భుజాలను వెడల్పుగా ఉంచి నిటారుగా నిలబడాలి. భుజాలను వెనక్కి తిప్పి, చేతులను సడలించి పక్కకు ఉంచాలి. తలను స్వల్పంగా లోపలికి వంచి, శరీరాన్ని పైకి లాగుతున్నట్లుగా భావించాలి. లోతుగా శ్వాస తీసుకుంటూ వెన్నెముకను పొడవుగా ఉంచాలి. ఈ ఆసనం శరీరాన్ని స్థిరంగా ఉంచి అలసట వల్ల వచ్చిన చెడు భంగిమను సరిచేస్తుంది. కాళ్లు, మడమలను బలపరుస్తూ, శ్వాసను సక్రమంగా ఉంచుతుంది. రెండవది డౌన్‌వర్డ్ ఫేసింగ్ డాగ్ (అధోముఖ శ్వానాసనం). నాలుగు కాళ్లపై నిలబడి, తరువాత నడుమును పైకి ఎత్తి వి ఆకారంలో శరీరాన్ని ఉంచాలి. చేతులను భుజాల వెడల్పులో ఉంచి వేళ్లను విస్తరించాలి. మడమలను నేల వైపు నెట్టాలి. తలను చేతుల మధ్య సడలించి ఉంచాలి. ఈ ఆసనం శరీరానికి ఉత్సాహాన్ని అందించి మెదడు, గుండెకు రక్తప్రసరణను పెంచుతుంది. ఇది కాళ్లు, వెన్ను, భుజాలకు వ్యాయామం కల్పించి శారీరక స్థైర్యాన్ని పెంచుతుంది.

వీరభద్రాసనం..

ఇక మూడవది వారియర్ × (వీరభద్రాసనం ×). ఒక కాలు ముందుకు పెట్టి మోకాలి వద్ద వంచి, వెనుక కాలును 45 డిగ్రీల కోణంలో ఉంచాలి. చేతులను పైకి ఎత్తి ఉంచి ముందుకు చూడాలి. ఈ ఆసనం కాళ్లు, నడుము, ఛాతీ భాగాలను బలపరచి శక్తిని పెంచుతుంది. లోతైన వ్యాయామం కనుక కాళ్ల బలం, స్థైర్యం పెరుగుతాయి. ఛాతీ విస్తరించడం వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. అలాగే నాలుగ ఆసనం వారియర్ ×× (వీరభద్రాసనం ××). వారియర్ × నుంచి కాళ్లను మరింత విస్తరించి, చేతులను భూమికి సమాంతరంగా చాపాలి. ముందున్న చేతి వైపు చూడాలి. ఈ ఆసనం కాళ్లలో వేడి సృష్టించి, దిగువ శరీర స్థైర్యాన్ని పెంచుతుంది. నడుము సౌలభ్యాన్ని పెంచి, ఒత్తిడిని తగ్గిస్తుంది.



ఐదవది చైర్ పోజ్ (ఉత్కటాసనం). కాళ్లు దగ్గరగా ఉంచి, కనిపించని కుర్చీలో కూర్చున్నట్లు మోకాళ్లను వంచాలి. చేతులను పైకి ఎత్తి ఉంచాలి. ఈ ఆసనం తొడలు, నితంబాలు, కోర్ భాగాన్ని బలపరచి శారీరక స్థైర్యాన్ని పెంచుతుంది. ఇది శ్వాస వ్యవస్థను మెరుగుపరచి శక్తిని నిలుపుతుంది.

ఆంజనేయాసనం..అదే విధంగా ఆరవ ఆసనం క్రెసెంట్ లంజ్ (అంజనేయాసనం). ఒక కాలు ముందుకు పెట్టి, వెనుక మోకాలును నేలపై ఉంచాలి. చేతులను పైకి ఎత్తి ఛాతీని విస్తరించాలి. ఈ ఆసనం ఎక్కువసేపు కూర్చోవడం వల్ల గట్టిపడిన కండరాలను సడలించి శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది శ్వాసను లోతుగా తీసుకునేలా చేసి, అలసటను తగ్గిస్తుంది. చివరగా ఏడవ ఆసనం బ్రిడ్జ్ పోజ్ (సేతుబంధాసనం). వెనుకకు పడుకుని మోకాళ్లను వంచి, కాళ్లను నేలపై ఉంచి నడుమును పైకి ఎత్తాలి. ఈ ఆసనం నితంబాలు, వెన్ను, కాళ్లను బలపరచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.


# రోజూ గాఢంగా నిద్ర పోతున్నారా, లేదా..

## అలా చేయకపోతే ఇబ్బందులు తప్పవు..

లోతైన నిద్ర (డీప్ స్లీప్) రావడంలో ఇబ్బంది పడుతున్నట్లయితే, దాని వెనుక శారీరక ఆరోగ్య పరిస్థితి కారణంగా ఉండవచ్చని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఖీతీశీత్‌అవతీం శీట ాంఎష్ట్రఋఖ్‌తీఎలో ప్రచురితమైన నిద్రపై పరిశోధన ప్రకారం శారీరక ఆరోగ్యం, నిద్ర మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. దేశంలో చాలా మంది ఇప్పటికే తమ జీవనశైలివల్ల సరిపడా నిద్ర పొందడంలో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా శారీరక చురుకుదనం లోపం నిద్ర లోతు, నిద్ర చక్రం, తదుపరి రోజు మానసిక స్థితిపై ప్రభావం చూపుతోంది. వయస్సును బట్టి అవసరమైన నిద్ర గంటలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. డిజిటల్ పరికరాలపై అధికంగా ఆధారపడటం, కాలుష్యం పెరగడం, వాతావరణ ఉష్ణోగ్రతలు అధికమవడం, పోషకాహారం లోపం వంటి అంశాలు కలిసి నిద్ర సమస్యలను మరింత పెంచుతున్నాయి. దీంతో లోతైన నిద్ర లేకపోవడం వల్ల మానసిక విశ్రాంతి సరిగా లేకపోవడం, డిజిటల్, శారీరక అలసట నిద్ర సమయాన్ని దెబ్బతీస్తున్నాయి.

**రోగ నిరోధక శక్తి, మానసిక ఆరోగ్యం..**

లోతైన నిద్ర అనేది మానసిక పునరుద్ధరణ, రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యానికి పునాది వంటిది. ఈ అంశాలు పరస్పర సంబంధం కలిగి ఉండటంతో ప్రతిరోజూ మంచి నిద్రపై దృష్టి పెట్టడం చాలా అవసరం. ాఇటశీతీ =వంముతీఎష్ట్ర జుఅఎఎశ్రీశీజూవఙఖు శీట ాంఎష్ట్రశీశ్రీశీస్త్రఎలో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం లోతైన నిద్ర కోసం రోజువారీ సరిపడా శారీరక చురుకుదనం అవసరం. శారీరక ఆరోగ్యం బాగుంటే నిద్ర నాణ్యత కూడా మెరుగ్గా ఉంటుంది. అదే విధంగా నిద్ర బాగుంటే ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. లోతైన, శరీరాన్ని



పునరుద్ధరించే నిద్ర మంచి ఆరోగ్యానికి కీలకం. ఇది కణజాలాలను మరమ్మత్తు చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో, మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అయితే ప్రస్తుతం చాలా మంది తక్కువ నాణ్యత గల నిద్రతో ఇబ్బంది పడుతున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి అత్యంత సహజమైన మార్గం శారీరక వ్యాయామం అని వైద్యులు తెలియజేస్తున్నారు.

**వయస్సును బట్టి రోజువారీ శారీరక చురుకుదనం..**

తగినంత లోతైన నిద్ర లేకపోతే జ్ఞాపకశక్తి, దృష్టి కేంద్రీకరణ, భావోద్వేగ నియంత్రణ, ఇతరులతో వ్యవహరించే తీరు వంటి అంశాలు దెబ్బతింటాయి. దీర్ఘకాలంగా నిద్ర లోపం ఉంటే, మానసిక లోపాలు, ఎక్కువ తప్పిదాలు, శారీరక కదలికల సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) సూచనల ప్రకారం వయస్సును బట్టి రోజువారీ శారీరక చురుకుదనం అవసరం. 5-18 సంవత్సరాల పిల్లలు రోజుకు కనీసం 60 నిమిషాల మోస్తరు నుంచి తీవ్ర వ్యాయామం చేయాలి. ఈత, సైక్లింగ్, క్రీడలు వంటి కార్యకలాపాలు చేయడం మంచిది. వారానికి కనీసం మూడు రోజులు కండరాలు, ఎముకలను బలపరిచే వ్యాయామాలు చేయాలి. అలాగే స్క్రీన్ టైమ్‌ను రోజుకు 2 గంటలకు తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

వ్యాయామం తప్పనిసరి..

18-64 సంవత్సరాల వయస్సు గల పెద్దలు తమ పనితీరు ఆధారంగా వ్యాయామాన్ని సర్దుబాటు చేసుకోవాలి. రోజంతా కూర్చునే ఉద్యోగాలు చేసే వారు రోజుకు 30-45 నిమిషాల నడకతో పాటు అధిక తీవ్రత వ్యాయామాలు చేయాలి. మోస్తరు శారీరక శ్రమ చేసే వారు వారానికి 150 నిమిషాలు వ్యాయామం, రెండు రోజులు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేయాలి. కూలి పనులు చేసే వారు శరీర పునరుద్ధరణపై దృష్టి పెట్టి తేలికపాటి వ్యాయామాలు చేయాలి. యోగా, కండర బలం పెంచే వ్యాయామాలు రోజువారీ అలవాటుగా ఉండాలి. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు రోజువారీ పనులను సులభంగా చేయగలిగే విధంగా ఫంక్షనల్ ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి



# వేసవిలో వేడి నుంచి తప్పించుకోవాలంటే.. మహిళలు ఈ చిట్కాలను పాటించాలి..

వేసవి కాలం ప్రారంభమైన తర్వాత జీర్ణ సమస్యలు, నిద్రలేమి, హాట్ ఫ్లష్‌లతో ఇబ్బంది పడుతున్నారా? ప్రీ మెనోపాజ్, మెనోపాజ్ లేదా పోస్ట్‌మెనోపాజ్ దశలో ఉన్న మహిళల కోసం కొన్ని సులభమైన చిట్కాలను వైద్యులు సూచిస్తున్నారు. ఇవి వాతావరణ మార్పులకు అనుకూలంగా ఉండటంతో పాటు శరీరానికి, జీర్ణవ్యవస్థకు, ఖర్చుకు కూడా సులభంగా ఉంటాయని వారు చెబుతున్నారు.

**జీర్ణవ్యవస్థ, శరీరం చల్లగా ఉండాలి..**

మొదటి చిట్కాగా, ఉదయం 12 గంటలలోపు లేదా అంతకంటే ముందే ఒక గ్లాస్ కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తున్నారు. అందులో కొద్దిగా సబ్జా గింజలు కలిపితే మరింత మంచిదని వారు చెబుతున్నారు. ఇవి సహజ కూలెంట్‌లా పనిచేసి శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా, హైడ్రేషన్‌ను మెరుగుపరుస్తాయి, జీర్ణక్రియకు సహాయపడతాయి. రెండో చిట్కాగా మధ్యాహ్న భోజనంతో పాటు పెరుగు తీసుకోవాలని సూచిస్తున్నారు. తాజాగా వేయించిన జీలకర్ర పొడి కలిపిన పెరుగు లేదా చాస్ (మజ్జిగ) తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. ఇది శరీరానికి చల్లదనాన్ని ఇస్తూ జీర్ణవ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతుంది. అలాగే మధ్యాహ్నం వచ్చే అలసటను తగ్గించి ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. మూడో చిట్కాగా సాయంత్రం భోజనంతో లేదా భోజనం తర్వాత అరటి పండు తీసుకోవాలని సూచిస్తున్నారు. అరటిపండులో ఉండే ఎలక్ట్రోలైట్స్ శరీరానికి ఉపయోగపడతాయి. ఇది జీర్ణవ్యవస్థను సాంత్వనపరచి, మలాన్ని సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది. దీంతో కడుపు తేలికగా అనిపిస్తుంది.

**జీర్ణక్రియ మందగిస్తే..**

ఇక ప్రీ మెనోపాజ్, మెనోపాజ్, పోస్ట్‌మెనోపాజ్ దశల్లో ఉన్న మహిళల్లో వాతావరణ మార్పుల కారణంగా జీర్ణక్రియ కొంత మందగిస్తుంది. ఈ సమయంలో గ్యాస్ సమస్యలు ఎక్కువగా రావడం సహజమని వైద్యులు చెబుతున్నారు.

RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...


# 10న విడుదలవుతున్న డెకాయిట్




**ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం**

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను ' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

## దురంధర్ -2 నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్



బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డే పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ పాట యూట్యూబ్‌లో తాజాగా టాప్ 2 ట్రెండింగ్‌లో ఉంది.

## రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు


**ఆదిపురుష్ తప్పులను రామాయణలో చేయరాదు**

ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.




## ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

**క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు**



'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే.

## జపాన్ వేదికపై మరోసారి మెరవనున్న రష్మిక మందన్న... చరిత్ర సృష్టించిన నేషనల్ క్రష్



ఘంప్తపఎఅఝు ।
నేషనల్ క్రష్ రష్మిక మందన్న అంతర్జాతీయ వేదికలపై మరోసారి భారత గౌరవాన్ని చాటారు. జపాన్‌లో జరిగే ప్రతిష్టాత్మక క్రంచీరోల్ యానిమే అవార్డ్స్‌లో వరుసగా రెండోసారి ప్రెజెంటర్‌గా ఎంపిక కావడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఇప్పటికే 2024లో ఈ అవార్డుల వేదికపై మెరిసిన రష్మిక... ఇప్పుడు మళ్లీ అదే వేదికపై కనిపించబోతున్నారు. దీంతో ఈ అవార్డ్స్‌లో రెండుసార్లు ప్రెజెంటర్‌గా వ్యవహరించిన తొలి భారతీయ సినీ సెలబ్రిటీగా ఆమె చరిత్ర సృష్టించారు. ఈసారి క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 10వ ఎడిషన్ మే 23న టోక్యోలో అంగరంగ వైభవంగా జరగనుంది. యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్‌లలో ప్రతిభ కనబరిచిన కళాకారులను సత్కరించే ఈ వేడుక ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంది. ఈ వేడుకలో హాలీవుడ్‌కు చెందిన ప్రముఖులతో కలిసి రష్మిక విజేతలకు అవార్డులు అందజేయనున్నారు. ఆమె పాల్గొనడం వల్ల భారతీయ ప్రేక్షకుల్లో కూడా ఈ ఈవెంట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. పుష్ప సినిమాలో 'శ్రీవల్లి' పాత్ర ద్వారా రష్మిక మందన్నకు జపాన్‌లో విశేషమైన క్రేజ్ వచ్చింది.

## రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే

**ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్**



ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. .ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి